DIGITAL EDITION

నక్షత్ర

అక్షరాలా వెలుగు

16-9-2023 ,శనివారం

## జాతీయ మహాసభలకు కిషన్‌నాయక్



కురవి;ఆదివాసి ఆధికార్ రాష్ట్రమంచ్ జాతీయ మహాసభలకు ఎంపికైన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్ నాయక్ ఎంపికయ్యారు. ఆదివాసి అధికార్ రాష్ట్ర మంచ్ జాతీయ 4వ మహాసభలు ఈనెల 19 నుంచి,21, వరకు తమిళనాడులో రాష్ట్రంలో నమ్మకల్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి.... ఈ మాసభలకు కురవి మండలం బలపాల శివారు లింగ్యాతండా కు చెందిన మాలోత్ కిషన్ నాయక్ జిల్లాలోని గిరిజన ప్రజా సమస్యల గిరిజన హాస్టల్ విద్యార్థుల సమస్యల పై జిల్లాలోని, ఐటీడీఏ, ఏర్పాటు చేయాలని ,గిరిజన నిరంతరం సమస్యల మీద ఆనేక పోరాటాలు నిర్వహించారు.ఈసంధర్భంగా కిషన్ మాట్లాడుతు మహాసభలకు ప్రతినిధిగా ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి,జాతాయ కమిటికి కృతజ×తలు తెలిపారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

### - సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస




కురవి;వెట్టి చాకిరీ వ్యతిరేకంగా,దున్నేవారికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమునిస్తులదని, దీనీకి మతరంగు వేయడానికి బీజేపీ చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి శాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్స వాల సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్కే. మాల్సుర్ అధ్యాక్సాతన జరిగిన సభకు ఆయన ముఖ్య వక్త గా హాజరై మాట్లాడారు.1946-51 మధ్య సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటాలలోఒకటిగా గుర్తింపు వచ్చిందని చెప్పారు.హిందూ భూస్వాములు ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెట్టుండగా అన్ని కులాల,మతాల ప్రజల్ని సాయుదులు గా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటం వల్ల 10లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకోగలిగారు. ఈ సుదీర్ఘ పోరాటం లో 4 వేల మంది ప్రాణాలు త్యాగం చేశారని గుర్తుచేశారు. 10వేల గ్రామాలు విముక్తి అయ్యాయని పేర్కొన్నారు.ఆనాటి పోరాట ఘటనలకు,బీజేపీ మతం రంగు వేయాలని చూస్తున్నాయని, వాటిని ఆపేసి, ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం పై శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఈ పోరాటం ద్వారానే ప్రజలు స్వేచ్ఛగా తిరగడానికి, సాగు చేసుకుంటున్న భూములకు సాధించారు అని అన్నారు . ఎర్రజెండా పోరాట ఫలితంగా నేడు ప్రజలు అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట స్పూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకులరాజు, మండల కార్యదర్శి మల్లేడే కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్,ఆమెడ్ నాగయ్య, పిట్టలవెంకన్న, ఎస్డే ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు



కురవి ;టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు మాలోతు నెహ్రూ నాయక్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాని నెహ్రూ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కురవి మండల బాధ్యులు వద్దుల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో మాలోతు నెహ్రూ నాయక్ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని కార్యకర్తలు కూడా కలసికట్టుగా పనిచేసి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమండల వెంకన్నా శ్రీనివాస్,మాలోత్ హరిలాల్,బాదేవీరభద్రం,ముత్తిలింగామ్,వీరన్న,అఖిల్,లక్ష్మయ్య,సోషల్ మీడియా




కోఆర్డినేటర్ గుగులోత్ నవీన్,సాయి,నితిన్,మహేందర్,అభిమానులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి



కురవి:సీరోల్ మండలంలోని వినాయక మండపాలకు పలు శాఖల అనుమతుల తప్పనిసరిగా తీసుకోవాలని సిరోలు ఎస్సైరమాదేవి తెలిపారు.వినాయకచవితి సందర్భంగా వినాయకుని విగ్రహాలు పెట్టాలని అనుకున్న వారు తప్పనిసరిగా వారు విగ్రహం పెట్టే స్థలం యొక్క యజమాని తో పర్మిషన్ తోపాటు, కరెంటు డిపార్ట్మెంట్ వారితో పర్మిషన్ ,అదేవిధంగా పోలీస్ వారి పర్మిషన్ కూడా పొందవలసి ఉంటుంది.కమిటీ నిర్వాహకులు ప్రదేశము,విగ్రహం యొక్క ఎత్తు,,నిమజ్జనం చేసే తేదీ,సభ్యుల యొక్క పేర్లు, ఫోన్ నెంబర్లతో కూడిన సమాచారంతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. http://policeportal.tspolice.gov.in/index.htm పైన చూపిన వెబ్సైట్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత సదరు దరఖాస్తుతో సీరోల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సంప్రదించవలసినదిగా ఎస్సై తెలిపారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే



కురవి;మండలంలో న్ా ద్ న్ ల్లి ప్రా థ్ వి ం తో న్న త పాఠశాలలో జాతీయ ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ప్రధా నోపాధ్యాయులు (తెలుగు పండిట్ ) చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. సెప్టెంబర్ 15 వ తేదీన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ని జాతీయ ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. విశ్వేశ్వరయ్య ఒక సివిల్ ఇంజనీర్ గా, మైసూర్ రాజా వారి దగ్గర దివాన్ గా, మైసూర్ లో గల కృష్ణరాజసాగర్ ఆనకట్ట నిర్మాణంలో చీఫ్ ఇంజనీర్ గా, నిజాం నవాబు కాలంలో మూసీ నది వరదలను అరికట్టడానికి పథకాలను రూపొందించడం జరిగింది అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశ్మత్ పాషా, సంధ్యా రాణి, సురేష్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవాలి.

**సత్య సాయిసేవాసమితి మండలకన్వీనర్- సిహెచ్ శ్రీనివాస్**



కురవి-పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని .సత్యసాయి సేవాసమితి మండల కన్వీనర్ సి.హెచ్.శ్రీనివాస్అన్నారు. కురవిజిల్లాపరిషత్ సెకండరీపాఠశాలలో శుక్రవారం సత్యసాయిసేవాసమితి ఆధ్వర్యంలో మండలస్థాయి వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ.. సందర్భంగా మండల కన్వీనర్ సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ...విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు మెరుగులుదిద్దడం ద్వారా వారిలో ప్రతిభను పెంచవచ్చని అన్నారు. మండలస్థాయిలో విజేతలను, జిల్లాస్థాయిపోటీలకు పంపిస్తామని, అక్కడ విజేతలను రాష్ట్రస్థాయికి పంపి విజేతలకు పుట్టపర్తిలో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందన్నారు.సమయం వృద్ధా చేస్తే జీవితం కూడా వృద్ధా.. అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మహబూబాబాద్;అంగన్వాడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ( సీఐటీయు-ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా శుక్రవారం రోజున మహబూబాబాద్ లో సమ్మెలో భాగంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు నర్రాశ్రావణ్ మాట్లాడుతూ..అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గత 5 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే, సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే అంగన్వాడీ ఉద్యోగులను రెచ్చగొట్టే విదంగా అంగన్వాడీ



సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మె తీవ్రంగా ఉంటుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్ కు 10 లక్షల రూపాయలు 500000 చెల్లించాలని కోరారు రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకురాలు స్నేహబిందు (సీఐటీయు), ఎల్ ఆర్ ఈశ్వరి (ఏఐటీయూసీ )లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్టం వస్తే మా బ్రతుకులు బాగు పడతాయి అని అనుకున్నాం.కానీ నేటికీ ప్రభుత్వం మా బాధలు పట్టించుకోవడం లేదు.మమ్మల్ని అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేలు, గ్రాట్యూటీ చెల్లించాలి. పీఫ్, ఈ ఎస్ఐ మరియు రూ,,10 లక్షల ప్రమాద భీమ సౌకర్యాలు కల్పించాలి. ఆన్లైన్ పని విధానం రద్దు చేయాలి. జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలి. రిటైర్ మెంట్ టీచర్లకు రూ,10 లక్షలు, ఆయాలకు రూ,5 లక్షలు చెల్లించాలి. మా సెంటర్ తాళాలు పగలగొట్టొద్దని ఒక వేళ ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మా సమ్మెను ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు మరియు ఈ యొక్క నిరవధిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి మరియు డివిజన్ కార్యదర్శి సూర్యకుమార్ మద్దతు తెలిపి మాట్లాడారు ఈ కార్యక్రమంలో వాసం దుర్గారావు, అంగన్వాడి యూనియన్ నాయకలు మంగ,ఆండాలు, వీరలక్ష్మి, శివకుమారి, పద్మ, అనురాధ, సౌమ్య ,మరియా తదితరులు పాల్గొన్నారు.